# పాపం సుబ్బారావు!



★

రచన : "ప్రవీణ్ సుశ్రీ"

సుబ్బారావుకి దయ్యాల మీద అసలునమ్మకం లేదు. అంటే దయ్యాలున్నాయని ఎవరైనా అంటే! ఇక వాడిపని అయ్యిందన్నమాటే! ఇక దయ్యంలా వాడిని పట్టుకుని, వాడితో వాదించి, చర్చించి, వారిని కిందా మీదా చేసి, వుతికి ఆరేసి, నానా హంగామా చేసి, చివరికి, వారికే విసుగుపుట్టి "లేవు" అనేంత పరిస్థితికి తీసుకవస్తాడు.

ఎవరైనా కన్నవి, విన్నవి చెప్తే! అన్నీ కట్టు కథలని కొట్టిపారేస్తాడు. భయమే దయ్యం అని అంటాడేగానే దయ్యాలున్నాయి అంటే ససేమిరా నమ్మడు: ఒప్పుకోడు.

సుబ్బారావు ఆవూరికి క్రొత్తవాడైనా!... అందరూ దాదాపుగా వాదించి, అతనిపిడివాదానికి ఎదురునిలిచి పోరాడలేక ఓడిపోయినవారే! గానీ! అతన్ని వాదల్లో ఓడించిన వారుగానీ, ఇంతవరకూ ఎవరూ లేరు. ఇక అతనితో వాదించడం దాదాపుగా అందరూ మానుకున్నారు. సుబ్బారావుకి అదో గర్వం. ఈ విషయంలో నా అంతటివారు లేరని కాలరెత్తుకుని మరీతిరగడం మొదలెట్టాడీ మధ్య.

సుబ్బారావు బ్రహ్మచారి. ఇంట్లో ఒంటిరిగా వుంటున్నాడు. ఒకరోజు ఏమీ తోచక సెకండ్ షోకి సినిమాకు వెళ్ళాడు..."జగన్ మోహిని" అందులో అన్నీ దయ్యాలే. సినిమా అయిపోయింది...ఇంటిముఖం పట్టాడు. ఇల్లు చాలా దూరం...జనం పల్చబడ్డారు ఈలవేసుకుంటూ వుషారుగా వెల్తున్నాడు. ఇంతలో వెనుకనుండి "సుబ్బారావుగారు!" అంటు పిలిచారు. ఆగాడు వెనక్కి తిరిగి చూశాడు...ఆ మనిషి సుబ్బారావుని చూసి నవ్వుతూ!..."పిక్చరు నుండేనా రావడం?" అన్నాడు.

"అవును! అసలు మీరెవరు? నాపేరు మీకెలా తెల్సు?" అని సుబ్బారావు ఆ ఆగంతకుడిని అడిగాడు ఆశ్చర్యంతో.

"నాపేరు కామయ్య"...పదండి నేనూ అటే వస్తున్నాను...నడక సాగింది...మీపేరు నాకెలా తెల్సనా! నేనూ మీ వీధిలోనే చివర వుంటున్నాను. నన్ను మీరు చూడివుండక పోవచ్చు. నాగురించి మీకు తెలియకపోవచ్చు, గానీ మిమ్ములను నేను బాగా ఎరుగుదును. మీ గురించీ తెలుసు...మీకు ముఖ్యంగా దయ్యాలంటే నమ్మకం లేదనీ, మీతో వాదించి ఎవరూ ఇంతవరకూ నెగ్గలేదనీ, తెలుసు...నాకూ మీతో వాదించాలని వుంది. నాకు దయ్యాలున్నాయనే నమ్మకం వుంది. మీతో వాదించాలని నేనెపుడూ అనుకుంటుంటాను ఎక్కడ చాన్సు చిక్కందే? లక్కీగా మీరీవేళ నాకు

చిక్కారు! మరి వాదనలోకి దిగుదామా? నాతో వాదించగలరా?...వాదించి నెగ్గగలరా?'' అని కామయ్యగారు నవ్వుతూ సుబ్బారావు మీదికి ఒక సవాల్ విసిరాడు. సుబ్బారావుకి హుషారొచ్చింది. మనిషితోడు కూడా దొరికాడు చక్కని కాలక్షేపం! అనుకొని సరే! పదండి అలా వంతెన మీద కూర్చుందాం పదండి!'' అంటూ చెరువులో నున్న ఓ వంతెనపై వారిద్దరూ ఆసీనులయ్యారు.

"మీరు దయాల్ని చూచారా?'' సుబ్బారావు ప్రశ్న. "చూశాను! ఎన్నోసార్లు! అంతే కాదు! మాట్లాడాను కూడా!'' కామయ్య... దగ్గుతూ అన్నాడు.

"దయ్యాలు లేవు!''సుబ్బారావు అన్నాడు.

"వున్నాయ్!'' కామయ్య బిగ్గరగా అన్నాడు.

...కాసేపున్నతర్వాత మళ్ళీ కామయ్య ఐతే! నేను దయ్యాన్ని ప్రత్యక్షంగాచూసిన సంఘటన ఒకటి చెప్తా వినండి. అంటూ కామయ్య ఇలా చెప్పడం ప్రారంభించాడు.

ఆవి నేను వుద్దిపాడు ఐ.యల్.టి.డి. కంపెనీలో పనిచేసే రోజులు...ఒక రోజు నేను ఒంగోలులో సెకండు షో సినిమా చూసి ఒంటరిగా వస్తున్నాను. మద్దిపాడు ఒంగోలుకి మూడు నాలుగు మైళ్ళు వుండవచ్చు. నాకూ దయ్యాలంటే భయంలేదు సుమండీ! అసలు నమ్మకమనేదివుంటేగా భయం అనేదివుండడానికి?..."ఎవరైనా దయ్యాలున్నాయ" అనంటే!-మీలాగే ఆ రోజుల్లో కొట్టి పారేసే వాణ్ణే కానీ, ఈ సంఘటన జరిగింతర్వాత నమ్మాల్సి వస్తుంది మరి. అసలు విషయానికి


యెలెన్

ELLEN


IST

మోటార్లు మరియు పంపులు

ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.




Manufacturers of :-
Single Phase Motors, 3 Phase Motors Centrifugal Pnmps, Domastic Pumpts Domestic Mono Blocks and Jet Pumps, Jet Mono Blocks.



FOR PARTICULARS

ELLEN INDUSTRIES

Peelamedu, Coimbatore-641004.

: బ్రాంచి :

యెలెన్ ఇండస్ట్రీస్

7-8-177, ఘాస్‌మండి, సికిందరాబాదు-3 (ఎ.పి.)

వద్దాం. ఏమంటే!...నే నలా ఒంటరిగా వస్తున్నాను. అది వెన్నెల రాత్రి...అలా నేను చాలా దూరం నడచి వచ్చాక...అంటే! నేను మద్దిపాడుకు ఒంగోలుకి మధ్యన వున్నానన్న మాట...చుట్టూ పొలాలు...ల ఈ కోడి... శబ్దాలు...ఏవో పిట్టల అరుపులు తప్ప, అంతా నిశ్శబ్దంగా వుంది...ఇంతలో నా ఎదురుగా ఒక మానవ ఆకారం రావడం గమనించాను... ఆ మవిషి ఏడెనిమిది అడుగుల ఎత్తు వున్నాడు. ఒంటిమీద ఎటువంటి అచ్చాదన లేదు. నాకు భయం వేసింది. చూడ్డానికి చాలా భయంకరంగా వున్నాడు. నాలో వణకు ప్రారంభమైంది.

...మనిషైతే! అలా ఎందుకుంటాడంట?... నేను కాస్త ధైర్యం చేసి, అగ్గిపుల్ల వెలిగించి, ఆంజనేయదండకం ప్రారంభించాను. ఆశ్చర్యం! ...అంతే! అంత ఎత్తుమనిషి ఆగిపోయి, ఏటవాలుగా వంగి, ఆ చీకట్లో ఆ పొలాల్లోకి పోయి మాయమయ్యాడు. అంతే! అక్కడి నుండి నేను వెనక్కు చూడకుండా కాళ్ళ సత్తువ కొద్దీ పరుగెత్తాను. ఎలా వచ్చానో నాకే తెలీదు ఇంట్లో వచ్చి పడ్డాను." అని కామయ్య అతని అనుభవం చెప్పడం ఆపి సుబ్బారావు మొఖంలోకి చూశాడు అదో రకంగా.

సుబ్బారావు తొణక లేదు. "దయ్యం అని ఎలా అనుకుంటున్నారు, మనిషెందుకు కా కూడదు?" అన్నాడు.

"ఆ! అలాగే! నేనూ అనుకున్నాను. నేను ఆ వూరికి క్రొత్త. తెల్లవారిం తర్వాత నేను ఈ సంఘటన్ను వూళ్ళో వాళ్ళకు చెప్పగా అది మనిషి కాదని, ముమ్మాటికీ దయ్యం అనీ, పొలం కాపలా కాసే అతన్ని కొంత మంది రాత్రులు అదే స్థలంలో చంపి వేశారని అతను దయ్యమై ఇంకా పొలాలకు కాపలా కాస్తున్నాడని, ఒంటరిగా ఇంకా అలా వెళ్ళరాదని నాకు చెప్పారు"...కామయ్య అన్నాడు.

"ఛట్! నేను నమ్మను. కామయ్యగారూ! మీ రెన్ని కట్టుకథలు చెప్పినా!...నేను ప్రత్యక్షంగా చూస్తే! గాని నమ్మను." అలాగా!



USE ALWAYS
JG
BANIANS


Regd No.: 6233
Phone: 21852
JEYA GANESH KNITTING CO
171, KUMARAN ROAD, TIRUPUR-638601.
కలర్ బనియన్లు : * డోరియా, * జెట్టీలు.

ఐతే! ఇంకో సంఘటన చెప్పమంటారా?... అహా! ఎన్ని చెప్పినా మీరు నమ్మరు. అన్నీ అవి కట్టుకథలని కొట్టి పారేస్తారు. సరే! ఐతే! మీకు దయ్యాలున్నాయని ఇపుడే నిరూపిస్తాను. కామయ్య ఒక సవాల్ విసిరాడు. సుబ్బారావు హేళనగా నవ్వాడు. "కామయ్యగారూ! మీరు నిరూపించలేరెందుకు గానీ! చాలా టైం అయింది ఇకపదండి ఇంటికి వెళ్దాం!" అంటూ! సుబ్బారావులేచి, ఒకడుగుముందుకు వేసి, జేబులోంచి సిగరెట్టు తీసి, అగ్గిపుల్లగీసి సిగరెట్టుముట్టించుకుని వెనుదిరిగి చూశాడు కామయ్యగారికోసం! "అంతే! అక్కడ! కామయ్యలేదు!" సుబ్బారావు పరుగులాంటి నడకతో ఇంట్లోకి ఎలా వచ్చిపడ్డాడో తనకే తెలీదు. తెల్లవార్లూ ఆంజనేయదండకం జపిస్తూ ప్రాణాలరచేతబట్టుకొని, ఎపుడు తెల్లవారుతూందాని చూస్తున్నాడు. తెల్లవారింది, ఇంటిగల ఆయన్ను అడిగాడు. రాత్రి సంఘటనంతా చెప్పి "కామయ్య నీకూ! కన్పించాడూ! వాడీ మధ్యనే వురిపోసుకచచ్చిపోయాడు. ఈ వీధి చివరుండే వాడు. వుండేవాడు దయ్యమై అందరికీ అగుపిస్తున్నాడుట." అని ఏమేమో చెప్పకపోతున్నాడు. కానీ! సుబ్బారావు ఇవేమీ వినేస్థితిలో లేడు. కళ్ళు బైర్లు కమ్మాయి. గుండెవేగం హెచ్చింది. అంతే, "హా" అంటూవున్న పళంగా పడిపోయాడు పాపం! ఒకనెలరోజులు జ్వరంతో మంచం పట్టాడు, తర్వాత మెల్లగా కోలుకున్నాడు.

అప్పటినుంచీ సుబ్బారావు పందెం కాయడం మానుకున్నాడు. కాలకుదించేసుకుని మరీ నడుస్తున్నాడు. ఓడిపోయాడు "పాపం! సుబ్బారావు",

చిత్రావారి అపూర్వ సృష్టి!!
మీ...నీటికొరతను తీర్చుటకు...


కిసాని
జెట్ పంపులు




ఎంత లోతైన
బావి నుంచైనా
నీళ్ళను అతి సులువుగా
సప్లై చేయును.

★

మీ వ్యవసాయాభివృద్ధికి
కిసాని




* మోటారులు * పంపులు
* ఫ్రాక్షన్ హెచ్.పి. మోటారులు
అత్యుత్తమమైనది.

: తయారించువారు :

Grams: "KISANI" Phone: 33159

CHITRA AGENCIES
37, Souripalayam Road,
COIMATORE-641 028.